# మసక చీకట్లో కాంతి పుంజం




"మీకె ఉద్యోగం చేయాల్సిన అవసరం లేనప్పుడు – నేను కూడా ఉద్యోగం చేయడం దేనికండీ!? బేంకుల్లో మనకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు చాలకనా? నెలకి మీ కొచ్చే రెండు వేల జీతం మనకు చాలటం లేదనా!? మీరు తలచుకుంటే మీ పెర్సనల్ పి ఏ గానే చేరడం పెద్ద కష్టం కాక-పోయినా – నిజంగా ఉద్యోగం చేస్తేనే గడవని వాళ్ళకు నా మూలంగా ఆశాభంగం కలగజేయడం అంత మంచిది కాదని నా అభిప్రాయం!

తన శ్రీమతి సుందరి మాటల్ని తేలిగ్గాతీసిపారేస్తూ శ్రీపతి – నీవు చెప్తోంది కరెక్టే కాదనలేను కానీ నే లేని సమయంలో నీకు బోరు కొడ్తోంది కదా? అలాగే నాక్కూడాను సాయంత్రం ఇంటికి వచ్చేదాకా నిన్ను చూడ్డానికి – నీతో కబుర్లు చెప్పడానికి అవకాశం లేదు కదా? నా పి ఏ గా చేరిపోతే మనకు ఆఫీసుకి – ఇంటికీ తేడా వుండకుండా పోతుంది ఎప్పుడూ ఒకరి కెదురుగా మరొకరం వుండొచ్చు ఇద్దరం కలిసి ఆఫీసుకి పోవచ్చు రావచ్చు కాస్త నా మనస్సులోని భావాల్ని కూడా నీ ఆలోచనలకి జోడించి చూడు శ్రీపతి అర్థింపుగా

"సరే మీ రింతగా చెప్తున్నప్పుడు మీ మాటలా కాదనడం? ఈ రోజే ఆ ఉద్యోగానికి అప్లై చేస్తాను

"వెరీగుడ్! అయామ్ సో హేపీ డియర్!

*　　*

"ప్లీజ్ టేక్ యువర్ సీట్!

థేంక్యూ వెరీమచ్ సార్!

"మీ పేరు?"





సుస్మితా రమణమూర్తి

వసంతండీ!

వెరీ గుడ్ నేమ్! బికాం దాకా చదివి – అంతో ఇంతో ఉద్యోగానుభవం వుండి కూడా ఇంకా మీకు పెర్మనెంట్ ఉద్యోగం దొరకలేదన్నమాట!?

"అవునండీ రెండు కేజువల్ ఉద్యోగాలు – కొన్ని లీవ్ వేకెన్సీల్లోనూ చేశానండీ! పెర్మనెంట్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నా దాని కటాక్షం నా కింకా కలగలేదు

ఈ ఉద్యోగం మీ కంత అవసరమా?

"చెప్పండి ఈ ఉద్యోగం మీ కంత అవసరమా అని? "

ఈసారి మవునంగా వుండలేక పోయింది వసంత

"అవసరం లేకపోతే ఇంటర్వ్యూకి ఎందుకు వస్తానండీ?

"కేవలం ఇంటర్వ్యూకి వచ్చినంత మాత్రాన – ఈ ఉద్యోగం మీకు అవసరమని ఎలా అనుకోడం? కేవలం కాలక్షేపానికో లేక పాకెట్‌మనీ కోసమో ఉద్యోగం చేయాలనుకునే వాళ్ళెంతమంది లేరు?"

మీరు చెప్పింది కూడా కరెక్టే! ఐతే అందరికీ వర్తించదు మీ అంచనా! భర్త ఆఫీసరు ఉద్యోగం చేస్తూ వేలకి వేలు సంపాదిస్తున్నా – వారి శ్రీమతికి ఉద్యోగం చేయాల్సిన అవసరం లేకపోయినా –– కేవలం తన కాలక్షేపం కోసమో లేక భర్త ప్రోద్బలం వల్లో ఈ రోజుల్లో చాలామంది ఆడవాళ్ళు మీరన్నట్టు ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు ఉద్యోగాలు వెలగబెడుతున్నారు కూడాను ఇదంతా మీకు తెలియందేమీకాదు గదా?

అంత సూటిగా వస్తుందని ఎదురు చూడని ఆ సమాధానంకి శ్రీపతి కొన్ని క్షణాలు విస్తుపోయాడు – 'తన మనస్సునెంత సునాయాసంగా బహిర్గతం చేసిందీ వసంత!? ' స్వగతంలో వెల్‌సెడ్! వెల్‌సెడ్! అలాంటి వాళ్ళపై మీ అభిప్రాయం?

"ప్రత్యేకమైన అభిప్రాయమంటూ ఏమీ లేదండీ! ఓ రకమైన ఈర్ష్య – జుగుప్స తప్పిస్తే! దర్జాగా బ్రతికేయడానికి అన్ని అవకాశాలు వుండి కూడా నాలాంటి వాళ్ళకు అడ్డు గోడల్లా నిలుస్తున్న వాళ్ళని చూస్తూ – మా పరిస్థితికి కుమిలి పోవడం తప్ప మేమేమి చేయగలం చెప్పండి? ఏం చేయడానికైనా అర్థ బలం – మాట బలం వుండాలికదా??

"యూ యార్ వెరీ కరెక్ట్! రిటన్ టెస్ట్‌లో మీరే ఫస్ట్ గన్క ఈ ఉద్యోగం మీకే రావచ్చు ఎనీ హౌవెవ్ యూ ఆల్ ద బెస్ట్! యూ కెన్ గో! నెక్స్ట్!

*  *  *

అంతవరకూ పార్మాలిటీ కోసం జరిపిన ఇంటర్వ్యూ పూర్తి కావడంతో శ్రీపతి రిలేక్సింగ్గా సీట్లో కూలబడ్డా తన ఆలోచనల్లో వసంత చోటు చేసుకుంది

తనన్న మాటలే ఇంకా చెవుల్లో గింగుర్లాడుతున్నాయ్!

మీకు తెలియందేముంద్సార్! భర్త ఆఫీసర్ ఉద్యోగం చేస్తూ వారి శ్రీమతికి ఉద్యోగం

తన మాటల్లో ప్రస్తుత సమాజంలో ఉద్యోగపర్వంలోని సాదక బాదకాల్ని – అవసరాన్ని – అనవసరాన్ని ఎంత చక్కగా వివరించింది? ఎంత సున్నితంగా తన మనస్తత్వంపై దెబ్బ తీసింది??

తనన్న మాటల్లో తప్పేముంది?

శ్రీమతి – అన్న మాటను మరచిపోతే – వసంతేగా అందర్లోకీ బ్రిలియంట్ కాండిడేట్!

తన స్థానంలో మరొక రెవరైనా వుంటే వసంతకే పోస్టింగ్ ఆర్డర్స్ పంపుతారు అది దర్మం కూడాను

అంతా నీకు దర్మంగానే తోస్తుంది కనిపిస్తుంది కూడాను మరి నీ శ్రీమతికే ఆ ఉద్యోగం కేటాయించేసావుగా? అలాంటప్పుడు ఈ దర్మం – అధర్మం గురించి ఆలోచన దేనికో? నిజంగా న్యాయం – ధర్మం – మానవతా దృష్టి – అన్న పదాలకు నీ నిఘంటువులో తావుంటే – అన్ని అర్హతలూ వున్న ఆ వసంతకు ఆర్డర్సు పంపించు లేదా నీ స్వార్థం కోసం – నీ శ్రీమతి ఎప్పుడూ నీ ఎదుటే వుండాలనుకుంటే – వసంత గురించి అక్కరకు రాని సానుభూతి చినుకుల్ని చిందించకు

నీ శ్రీమతికి ఉద్యోగం రావడం అదర్మం!

వసంతకే రావడం దర్మం!! ఆలోచించి చూడు

మనస్సలా నిలదీసి దర్మా దర్మాల గురించి గొడవ చేస్తుంటే ఏనిర్ణయమూ తీసుకోలేక సతమవుతూ బుర్ర పట్టుకున్నాడు శ్రీపతి

ఉద్యోగంలో చేరమని తనే సలహా ఇచ్చి – అప్లై చేయించి రిటన్ టెస్టుకి – ఇంటర్వ్యూకి రప్పించి – ఇప్పుడు శ్రీమతిని కాదని – ఆ వసంతకు ఆర్డర్స్ పంపిస్తే తనేమనుకుంటుంది? మంచి మనస్సుతో తనను అర్థం చేసుకుంటుందా సుందరి?

ఈ విషయం సుందరితో చర్చించి ఓ నిర్ణయానికొస్తేనే బాగుంటుంది

తనను బలవంతంగా ఇంటర్వ్యూకి రప్పించి – ఇప్పుడు ఆ వసంత గురించి తన ముందు మాట్లాడితే తన ఆడ మనస్సు పరిస్థితిని సరిగ్గా అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తుందా!? ఏమో???

వసంతికి నిజంగా ఈ ఉద్యోగం అంత అవసరమా?

ఏమో? తన కెన్ని బాదలున్నాయో? తన చుట్టూ ఎన్ని సమస్యల సాలిగూళ్ళున్నాయో??

ఉద్యోగం అవసరం లేకుంటే కేజువల్ ఉద్యోగాలు వెలగబెట్టడం – పెర్మనెంట్ ఉద్యోగం కోసం విశ్వ ప్రయత్నం చేయడమూ దేనికంట? నీ వనుకుంటున్నట్టు కేవలం కాలక్షేపం కోసం ఉద్యోగాలు వెలగబెట్టాలనుకునే వాళ్ళకు కేజువల్ ఉద్యోగాలు – లీవ్ వేకెన్సీలు చేయడం – మళ్ళీ పెర్మనెంట్ ఉద్యోగం కోసం ప్రాకులాడ్డం – అంత ఓపిక సహనమూ వుండవు దీన్ని బట్టి వసంతకు ఈ ఉద్యోగం అంత అవసరమా? – అన్న ప్రశ్నే తలెత్తకూడదు నీలో! మళ్ళీ మనస్సు తన ఉనికిని తెలియజేసింది

మారు మాట్లాడలేక శ్రీపతి సీట్లోంచి లేచిపోయాడు

మెయిన్ రోడ్డుమీద జనం గుంపుగా అడ్డు రావడంతో అప్రయత్నంగా కారాపి గుంపుకు మద్యకు వెళ్ళాడు శ్రీపతి

పాపం! నడుస్తూ నడుస్తూ పడిపోయింది!


జనంలోంచి కొన్ని గొంతుకలు సానుభూతిని వర్షిస్తున్నాయ్


గుంపు మధ్య ఓ స్త్రీమూర్తి స్పృహ తప్పి పడి వుంది

వసంత!? అప్రయత్నంగా శ్రీపతి నోట్లోంచి ఊడిపడిందా మాట

వెంటనే కార్లోని వాటర్ బేగ్ తెచ్చి ఆమె ముఖంమీద నీళ్ళు జల్లి – కొంచెం నీళ్ళు ఆమెచేత త్రాగించాడు తను

ఆమె కాస్త తేరుకుని తనున్న పరిస్థితికి సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ లేచి నిల్చుని – దేంక్సండీ!





అంది శ్రీపతి వేపు చూస్తూ

మీ ఇల్లెక్కడో చెప్పండి డ్రాప్ చేస్తాను అంటూ కారు వేపు నడిచాడు శ్రీపతి

తనను అనుసరిస్తూ – మరేం పర్లేదండీ! నడిచి వెళ్ళిపోగలను మీకు శ్రమివ్వడం దేనికి? అంది వసంత

చాలా నీరసంగా వున్నారు మీరు మళ్ళీ ఎక్కడైనా పడిపోగలరు ఇప్పటిదాకా నడిచింది చాలు ముందు కారెక్కండి! అంటూ డ్రైవింగ్ సీట్లో కూర్చు-న్నాడు శ్రీపతి

మరి తప్పేది లేనట్లుగా తను దిగాల్సిన చోటు చెప్పి వెనక సీట్లో కూర్చుంది వసంత

జనాన్ని తప్పించుకుంటూ కారు ముందుకి సాగి-పోయింది

నడవలేని పరిస్థితిలో వుండి కూడా బస్సెందుకు ఎక్కలేదండీ మీరు?

"ఆ రూపాయి ఓ పూట కూరకి పని కొస్తుందని!

అంటే ఇంటర్వ్యూకి కూడా నడిచే వచ్చారన్న మాట!?

సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నట్లు మౌనం వహించింది తను

ఆమె సమాధానం – మౌనం వహించడం మరింత ఆలోచించేలా చేసింది శ్రీపతిని

ఇక్కడే మా ఇల్లు కాస్త ఆపండి

కారుని ఓ ప్రక్కకు తీసి ఆపాడు తను

చాలా థేంక్సండీ! అంటూ వసంత వెళ్ళిబోతోంటే

మీకు అభ్యంతరం లేకుంటే మిమ్మల్ని ఇంటిదాకా దిగబెడ్తాను పదండి అంటూ శ్రీపతి ఆమెను అనుస-రించాడు

వసంత కాదనలేక పోయింది

*        *        *

వీడు మా పెద్దబ్బాయ్ రవికుమార్! కాన్వెంట్‌లో ఆరో క్లాసు చదువుతున్నాడు వీడు రెండో వాడు ఆఖరి వాడూను బాస్కర్ మూడో క్లాసు చదువు-తున్నాడు వీళ్ళ నాన్నగారేమో వీళ్ళ బాధ్యతంతా నా కొదిలేసి అదిగో ఆ గోడ మీద ఫోటోలో నవ్వులు చిందిస్తున్నారు ఏదైనా ఉద్యోగం వున్నప్పుడు చేస్తూ లేనప్పుడు ఆ కుట్టుమిషన్ ఆసరాతో పిల్లల భవిష్యత్తు కోసం మొండిగా బ్రతికేస్తున్నాను. పిల్లల పరిచయాలు – తన పరిస్థితిని వివరిస్తూ పంచదార కలిపిన నీళ్ళందించింది శ్రీపతికి – వసంత

మౌనంగా ఆ నీళ్ళతో గొంతు తడుపుకుంటూ శ్రీపతి తీక్షణంగా ఆమె నుదుట మెరిసి పోతున్న తిలకం బొట్టు వేపు ప్రశ్నార్థకంగా చూడసాగాడు

అందరికీ కలిగే అనుమానమే మీలో నూ తలెత్తిం-దన్నమాట? ఎవరేమనుకున్నా – అనుకుంటున్నా ఈ విషయం పూర్తిగా నా వ్యక్తిత్వానికి సంబం-ధించినది గన్క నే నెవరినీ ఖాతర్చేయను మూడు ముళ్ళు పడిం తర్వాత వచ్చినవి కావీ బొట్టు కాటుకలు వారు లేనంత మాత్రాన వీటికి స్వస్తి చెప్పాల్సిన అవసరం లేదనిపించింది నాకు అందుకనే నా వేషంలో మార్పు లేదు రాదు కూడాను

ఆమె అంత ఖచ్చితమైన తన నిర్ణయాన్ని తెలియ జేయడంతో శ్రీపతిలోని ప్రశ్నార్థకం గాలిలో కలిసి పోయింది

ఇట్సాల్‌రైట్ వసంతగారూ! ముందు మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి మీరు బాగుంటేనే మీ పిల్లల బవిష్యత్తు తీర్చి దిద్దబడ్తం అన్ని రోజులూ ఒకేలా వుండవు మీకూ మంచి రోజులు తప్పకుండా వస్తాయ్ విష్ యూ ఆల్ ద బెస్ట్! అంటూ సెలవు తీసుకున్నాడు శ్రీపతి

*        *        *

ఈ విషయం సుందరి కెలా చెప్పడం? ఎలా ఒప్పించడం?? పిల్లల బవిష్యత్తుని చక్కగా తీర్చి దిద్దడానికి – గుట్టుగా బ్రతకడానికి వసంతకు ఉద్యోగం చేయడం తప్పనిసరి!

ఆలోచనల అలల్లో మునుగుతూ తేలుతూ నిద్రాదేవి వడిలోకి జారిపోయాడు శ్రీపతి

ఏమండోయ్ శ్రీవారూ! ఏమిటా కలవరింతలు!? ఆ వసంత ఆలోచనలు మీ బుర్రని కూడా తొలి-చేస్తున్నాయన్న మాట!? ఓ విషయం గురించి మీరు బుర్ర పాడు చేసుకున్నారా? అంటూ సుందరి తట్టి లేపేసరికి దిగ్గున లేచి కూర్చున్నాడు శ్రీపతి

వసంత నీకు తెల్సా!?

తెల్సండీ! ఇద్దరం ఒకప్పుడు క్లాస్‌మేట్స్‌మి ఇంటర్‌తో చదువుక స్వస్తి చెప్పేయండనుకున్నాను ఈరోజు ఇంటర్వ్యూ పర్మిమా అని ఇద్దరం చాలా-కాలం తర్వాత కల్సుకున్నాం ఈరోజే తెల్సింది – తను ప్రయివేటుగా బి కాం పాసైందని

అలాగా!!! రికమెండ్ చేయమని అడగలేదాతను?

అసలే తనకున్న ఆస్తి ఆత్మాబిమానమాయె! అందునా ఉన్నది ఒక్కటే పోస్టు పైగా ఆయనరు పెళ్ళా ఇంటర్వ్యూక వచ్చిందాయె! అలాంటప్పుడు అడగ-డానికైఅవకాశం ఏదంత?

ఇంకా ఈ విషయం గురించి మీరిలా ఆలోచన-లతో బుర్ర వేడెక్కించేసుకోడం అనవసరమండీ! నాక ఉద్యోగం రావడం కోసం ఆ వసంతను – అన్ని అర్హతలూ వున్నదాన్ని కాదనడం దేనిక? అన్యాయం చేస్తున్నానేమో? – అంటూ కలవ-రించడం దేనిక?

మీరు బలవంతం చేస్తే ఏదో ఇంటర్వ్యూక వచ్చాను గాని – నిజంగా ఉద్యోగం చేయాలన్న తపనగాని – అవసరం గాని నా కు లేదని మీకు తెలీదా చెప్పండి? మరో మాట! ఆయనరు తన పెళ్ళాన్నే కాదని వేరొకరికి ఆ ఉద్యోగం ఇచ్చారన్న మంచి పేరు మీకు దక్కుతుంది వసంత అవసరాల్ని తీర్చేందుకు – తనకు ఆ ఉద్యోగం మసక చీకట్లో కాంతి పుంజంలా అండగా నిలుస్తుంది నా కాలక్షేపం మాటంటారా? ఏ మహిళా సంఘంలో చేరితే నాకు కాలక్షేపం కాదు? అభ్యర్థనగా శ్రీపతి ముఖంలోకి చూస్తూ అంది సుందరి

తన బుర్రని తొలుస్తున్న సమస్య దూది-పింజలా తేలిపోయే సరికి సంతృప్తి – అనురాగం నిండిన కళ్ళతో – ఇంత మంచి శ్రీమతి మాట కాదనడమే? అంటూ సుందరిని తన బాహువుల్లో బంధించాడు శ్రీపతి □